# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 06-03-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ ఉత్తరాఖండ్‌ను సంవత్సరం పొడవునా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- ❖ భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని సుంకాల పెంపుపై అమెరికాతో చర్చలు ఉంటాయని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.
- ❖ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ప్రపంచంలో ముందున్న భారత్ హార్డ్‌వేర్ తయారీ రంగంలో వేగంగా అడుగులు వేస్తోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
- ❖ ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పౌరులు అంటరానితనం, కుల వివక్షత అసమానతల నుండి విముక్తి పొందాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.
- ❖ కేంద్ర ప్రభుత్వం దేశంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

==============================

ఉత్తరాఖండ్‌ను సంవత్సరం పొడవునా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉత్తర కాశీలోని హర్సిల్‌లో ఈ రోజు జరిగిన బహిరంగ సభలో పధానమంత్రి ప్రసంగిస్తూ... ఉత్తరాఖండ్‌లో ఇకపై పర్యటకానికి విరామం ఉండదని, నిరంతరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ దశాబ్దం ఉత్తరాఖండ్‌కు చెందినదని, ప్రగతికి కొత్త దారులు తెరుచుకున్నాయని పేర్కొన్నారు. సంవత్సరానికి 365 రోజులు పర్యాటకాన్ని ప్రోత్సహించాలని, రాష్ట్ర పర్యాటక పరిశ్రమను బలోపేతం చేస్తూ ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక శోభను సందర్శకులు అనుభవించేలా చూడాలని పధానమంత్రి సూచిస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

==============================

సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ప్రపంచంలో ముందున్న భారతదేశం ఇప్పుడు హార్డ్‌వేర్ తయారీ రంగంలో వేగంగా అడుగులు వేస్తోందని ఒక జాతీయ దినపత్రికలో రాసిన వ్యాసంలో కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార, సాంకేతిక శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం 5 సెమీకండక్టర్ ప్లాంట్లు నిర్మాణంలో ఉన్నందున, ప్రపంచ ఎలక్ట్రానిక్స్ రంగంలో భారతదేశం తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటోందని తెలిపారు. తన మొట్టమొదటి మేక్ ఇన్ ఇండియా సెమీకండక్టర్ చిప్‌ను ప్రారంభించడంతో భారత్ త్వరలో ఒక ప్రధాన మైలురాయిని చేరుకోనుందని కేంద్రమంత్రి అన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు ఇకపై ల్యాబ్‌లకే పరిమితం కాకుండా పౌరుల జీవితాలను మార్చనున్నాయని ఆయన తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ)ను అందరికీ చేరువ చేసేందుకు 18 వేలకు పైగా గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్‌లను కలిగి ఉన్న కామన్ కంప్యూట్ సదుపాయాన్ని భారత్ ప్రారంభించిందని కేంద్రమంత్రి వివరించారు.

==============================

భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సుంకాల పెంపుపై అమెరికాతో చర్చలు ఉంటాయని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ రోజు విశాఖపట్నంలో 2025-26 కేంద్ర బడ్జెట్ పై జరిగిన చర్చా గోష్టిలో కేంద్ర మంత్రి పాల్గొని పాత్రికేయులతో మాట్లాడారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం దేశ ఆర్థిక స్థితిపై పడుతుందని వివరించారు. నూతన పద్ధతుల ద్వారా ఆదాయ పన్ను చెల్లింపు విధానం, పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేయడం జరిగిందని తెలియజేస్తూ ...

(వాయిస్ 32 సెకన్లు)

==============================

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8వ తేదీన న్యూఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ "నారి శక్తి సే వికసిత్ భారత్" అనే అంశంపై ఈ సదస్సును నిర్వహిస్తోంది. సాయుధ దళాలు, పారామిలిటరీ దళాల అధికారులు, ఢిల్లీ పోలీసులు, మై భారత్ వాలంటీర్లు, అంగన్‌వాడీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక బృంద సభ్యులు సహా వివిధ రంగాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. “షీ బిల్డ్స్ భారత్” అనే హ్యాష్ ట్యాగ్‌తో మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ప్రచారం కూడా నిర్వహిస్తోంది.

విరామం

==============================

ప్రగతిశీల సమాజాన్ని నిర్మించాలంటే పౌరులు అంటరానితనం, కుల ఆధారిత వివక్ష అసమానతల నుండి విముక్తి పొందాలని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన లోకమాత అహల్యాబాయి హోల్కర్ మహిళా సమ్మాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ... సమానత్వం ఆధారంగా సమాజాన్ని సృష్టించడమే లక్ష్యమని అన్నారు. ఒకరి వ్యక్తిత్వం వారి సద్గుణాల ద్వారా నిర్ణయించబడుతుందని ప్రతి పౌరుడు విశ్వసించాలని సూచిస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం సమాజ సంక్షేమం కోసం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను ప్రస్తావించారు.

==============================

కేంద్ర ప్రభుత్వం దేశంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమంపై కేరళలోని తిరువనంతపురంలో ఈ రోజు జరిగిన దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రాంతీయ సమీక్ష, శిక్షణ కార్యశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ మైనారిటీల అభివృద్ధి, ఆర్థిక సంస్థ పథకాలను అమలు చేయడంలో కేరళ ప్రభుత్వం చురుగ్గా అత్యంత ప్రతిస్పందనాత్మకంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర సంస్థల సహకార ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్" పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను కేంద్రమంత్రి తెలియజేస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

==============================

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఇంగ్లాండ్ పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని భారతదేశం ఈ రోజు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. భద్రతను వేర్పాటు వాదులు, తీవ్రవాదులు ఉల్లంఘించడంతో విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈమేరకు ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంది. అటువంటి సందర్భాలలో ఆతిథ్య ప్రభుత్వం తమ దౌత్యపరమైన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించాలని ఆశిస్తున్నట్లు తెలిపింది.

==============================

భారత సహకార రంగాన్ని విస్తరించడానికి ప్రపంచ సహకార సంస్థలతో భాగస్వామ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో సహకార రంగం పురోగతిని సమీక్షించడానికి ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి ప్రధానమంత్రి ఈరోజు అధ్యక్షత వహించారు. వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడానికి ఎగుమతులపై దృష్టి పెట్టడం, భూసార పరీక్ష నమూనాను అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి సూచించారు. ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి UPIని RuPay, Kisan Credit Cardతో అనుసంధానించాల్సిన ప్రాముఖ్యతను ప్రధానమంత్రి ప్రస్తావించారు.

==============================
==============================